ప్రజాశక్తి
ఆదివారం 7 డిసెంబర్ 2025 5 అనంతపురం

అనంతపురం జెడ్పీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

దుర్గం పీఠం దక్కేదెవరికో..!



మరో మూడునెలల్లో పదవీకాలం ముగుస్తున్న కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ పదవి రాజకీయవేడిని రాజేస్తోంది. నాటకీయ పరిణామాల మధ్య వైసీపీ ఛైర్మన్ రాజ్‌కుమార్‌ను తొలగించారు. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన తిమ్మప్ప వ్యవహరిస్తున్నారు. ఈయన నియామకంపై వైసీపీ సమన్వయకర్త రంగయ్య ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఛైర్మన్ ఎన్నిక అనివార్యం అయ్యింది.

- ◆ మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం కూటమి, వైసీపీ పాట్లు
- ◆ కౌన్సిల్ సభ్యులు చేజారకుండా వ్యూహాలు
- ◆ కీలకం కానున్న ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లు
- ◆ మొదలవుతున్న క్యాంపు రాజకీయాలు
- ◆ 11న ఛైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

మరో మూడునెలల్లో పదవీకాలం ముగుస్తున్న కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ పదవి రాజకీయవేడిని రాజేస్తోంది. నాటకీయ పరిణామాల మధ్య వైసీపీ ఛైర్మన్ రాజ్‌కుమార్‌ను తొలగించారు. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన తిమ్మప్ప వ్యవహరిస్తున్నారు. ఈయన నియామకంపై వైసీపీ సమన్వయకర్త రంగయ్య ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఛైర్మన్ ఎన్నిక అనివార్యం అయ్యింది.

కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను ఈనెల 11న నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని నోటిఫికేషన్ జారీచేశారు. ఈ నేపథ్యంలో మూడు నెలలైనా ఛైర్మన్‌గా ఉందామని అటు అధికార కూటమి, ఇటు ప్రతిపక్ష వైసీపీకి సంబంధించిన కౌన్సిల్ సభ్యులు ఆశలు పెంచుకున్నారు. బీసీ జనరల్‌కు ఛైర్మన్ స్థానం దక్కాల్సి ఉంది. ఈలెక్కన ఇరుపార్టీల్లో ఆయా వర్గాల సభ్యులు ఛైర్మన్ స్థానం కోసం పైరవీలు మొదలుపెట్టారు. అధికారపార్టీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో ఆపార్టీ బీసీ కౌన్సిలర్లు ఇప్పటికే తమ పేరు పరిశీలన చేయాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిపక్ష వైసీపీలో సమన్వయకర్త రంగయ్య అశీస్సులపై ఆ పార్టీ కౌన్సిలర్లు ఆశలు పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయా పార్టీలకు సంబంధించిన కౌన్సిలర్లు చేజారిపోకుండా కూటమి, వైసీపీ నేతలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు.

అధికారం, వర్కుల పేరుతో కూటమి ధీమా

అధికార కూటమిలో అధికారం, వర్కుల పేరుతో కౌన్సిల్ సభ్యులు చేజారకుండా జాగ్రత్త పడడంలో నిమగ్నమయ్యారు. సభ్యులు చేజారరనే దీమా కూటమిలో కనిపిస్తోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో కేవలం నలుగురు మాత్రమే టీడీపీ మద్దతుతో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన గౌతమి బీజేపీలో చేరి కూటమిలో కలిసిపోయింది. 2024 సాధారణ ఎన్నికల ముందు కొందరు, కూటమి అధికారంలోకి వచ్చాక ఇంకొందరు ఆరు మంది వైసీపీ సభ్యులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కౌన్సిల్‌లో టీడీపీకి 11 మంది బలం పెరిగింది. టీడీపీ మద్దతుతో గెలుపొందిన కౌన్సిల్ సభ్యులు ప్రతిపక్షం వైపునకువెళ్లే అవకాశాలు కనిపించడంలేదు. వైసీపీ నుంచి టీడీపీకి వచ్చిన సభ్యులపై ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు అప్రమత్తమయ్యారు. మూడునెలల పదవీకాలమే ఉన్నా పదవి చేజారితే అసలుకే ఎసురొస్తుందని అధికార పార్టీ నాయకులు జాగ్రత్త పడుతున్నారు. ఇదే విషయంపై శనివారం ప్రజావేదిక వద్ద కౌన్సిల్ సభ్యులతో గంటలు తరబడి అధికార పార్టీ ముఖ్యనేతలు చర్చలు జరిపారు.

ఉన్న సభ్యులను కాపాడుకునే పనిలో వైసీపీ

కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా అప్పట్లో వైసిపి నుంచి 19 మంది గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి అధికారంలోకి రాగానే ఆరుగురు పార్టీని వీడిలో టిడిపిలో చేరారు. ప్రస్తుతం ఉన్న 13 మందిని కాపాడుకుని తమ సత్తా చాటాలని వైసిపి సమన్వయకర్త రంగయ్య వ్యూహ రచన చేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యనాయకులతో రంగయ్య సమాలోచనలు చేస్తున్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లే కీలకం

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన ఆరుమంది, అప్పటికే కూటమిలో ఉన్న ఐదు మంది సభ్యులను కలిపితే ఆపార్టీకి 11 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఈ సమయంలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఓటుపొందే ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లే ఛైర్మన్ ఎన్నికలో కీలకం కానున్నాయి. ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లతో కూటమి బలం 13కు చేరుతుంది. ఎమ్మెల్యే ఓటు పక్కాగా ఇక్కడున్నట్లే , ఎంపీ ఓటు ఏడు నియోజకవర్గాల్లో ఎక్కడా వినియోగిస్తారనే దానిపై స్పష్టత లేదు. ఇవి కాకుండా వైసీపీ నుంచి ఎవరైనా వచ్చేవారుంటే లాక్కుంటే ఛైర్మన్ పదవి లాగేసుకునేలా కూటమి ప్రయత్నాలు చేస్తోంది.

పదవికోసం ఇరుపార్టీల్లోనూ ఆశావాహులెక్కువే

ఛైర్మన్ పదవికోసం కూటమి, ప్రతిపక్ష వైసీపీలో ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారు. కూటమిలో బీసీ వర్గానికి చెందిన కౌన్సిలర్లు అచ్చుపల్లి అనిత, వెంకటేశులు, నూర్జహాన్‌లతో పాటు వైసీపీ నుంచి వచ్చిన బాలరాజేశ్వరులు కూడా ఉన్నారు. ఇక కూటమిలో ఉన్న బీజేపీ సభ్యురాలు గౌతమి కూడా ఆశిస్తున్నారు. ఇదివరకే ఎమ్మెల్యే గౌతమి కుటుంబసభ్యులను పిలిపించి మాట్లాడినట్లు సమాచారం. కూటమిలో బీజేపీకి ఈ పదవి ఇస్తే మునుముందు జరిగే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకే అన్ని ఇచ్చుకొవచ్చనే అభిప్రాయం కూడా టీడీపీ నేతల్లో ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీలో బీసీ వర్గానికి చెందిన కౌన్సిల్ సభ్యులు సురేష్, పూసల భాగ్యమ్మ, కుర్ర వెంకటేశులు, తిరుమల చంద్రమ్మ, లక్ష్మన్న, పరమేశ్వరప్పలు ఉన్నారు. వీరిలో ఎవరిని ఛైర్మెన్‌గా నిలుపుతారనేది ఆపార్టీలో స్పష్టత కనిపించడంలేదు.

ఇప్పటిలెక్క చూస్తే ఇరుపార్టీలకు సమానబలం

కౌన్సిల్‌లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లను పరిగణలోకి తీసుకుంటే ఛైర్మన్ ఎంపికలో ఇప్పుడున్న పరిస్థితిని బట్టి కూటమి, ప్రతిపక్ష వైసీపీకి సమానబలం ఉంది. టీడీపీ తీర్థం పుచ్చుకున్న సభ్యులు, ఆపార్టీ మద్దతుతో గెలుపొందిన సభ్యులతో కలిపితే 11 మంది బలం కాగా ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లతో బలం 13కు చేరుతుంది. ఇప్పటికే వైసీపీలో 13 మంది కౌన్సిల్ సభ్యులున్నారు. అధికార, ప్రతిపక్షంలో ఏ ఒక్క సభ్యున్ని ఎవరు కోల్పోయిన ఛైర్మన్ ఎంపికలో బంగపాటు తప్పదు. దీంతో ఇరుపార్టీలకు ఛైర్మెన్ ఎంపిక సవాల్‌గా మారింది. దీనికి తోడు ఛైర్మన్ ఎంపికలో ప్రతిపక్ష వైసీపీ విప్ జారీచేస్తే మరోపార్టీ అభ్యర్థికి ఓట్లువేసే కౌన్సిలర్లకు పదవీ గండం తప్పదనే భయం వారిలో ఉంది.

స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

వర్థంతి కార్యక్రమాల్లో పలువురు వక్తలు

జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

అనంతపురం కలెక్టరేట్: అసమానతలు లేని సమాజం కోసం రాజ్యాంగాన్ని అందించి దేశానికి దిశ, దశ చూపిన స్ఫూర్తి ప్రధాత డా॥బిఆర్.అంబేద్కర్ అని పలువురు కొనియాడారు. అంబద్కేర్ 69వ వర్థంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఆయా ప్రాంతాల్లో ఆయనకు నివాళులు అర్పించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి అనంతపురం జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఓ.ఆనంద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి భారత రాజ్యాంగాన్ని అందించిన అపర మేధావి అంబేద్కర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఆయన అందించిన రాజ్యంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హోంగార్డుల సేవలు మరువలేనివి

హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవంలో ఎస్పీ పి.జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం

హోంగార్డులకు బహుమతులు అందిస్తున్న ఎస్పీ

పోలీసు శాఖలో హోంగార్డులు అందిస్తున్న సేవలు ఎనలేనివని ఎస్పీ పి.జగదీష్ తెలియజేశారు. అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో 63వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలినాళ్లలో వలంటీర్‌గా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. పోలీసులతో సమానంగా హోంగార్డులు విధుల్లో అన్ని రకాల సేవలు అందిస్తుండటం అభినందనీయం. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటింగ్ ఇలా అన్ని రకాల విధుల్లో వారి పాత్ర కీలకం అయ్యిందన్నారు. జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామన్నారు. అనంతరం హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్పీ ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చాటిన వారికి మెమొంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డితో పాటు సిఐలు, ఎస్ఐలు, పాల్గొన్నారు.

విసికి వివరిస్తున్న గేయానంద్

అకడమిక్ కన్సల్టెంట్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో గంటల ప్రాతిపదికన పని చేస్తున్న 70 మంది అకడమిక్ కన్సల్టెంట్ ఉద్యోగులకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఎస్కెయులోని ఛాంబర్‌లో వైస్ ఛాన్సలర్ బి.అనితను మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.చంద్రశేఖర్‌తో కలిసి కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంటల ప్రాతిపదికన అకడమిక్ కన్సల్టెంట్స్ పని చేస్తున్నా వారికిచ్చే గౌరవ వేతనంలో ఎలాంటి ఎదుగుదల లేదన్నారు. పని చేస్తున్న వారిలో అందరూ పూర్తిస్థాయి విద్యార్హత కలిగిన వారే అన్నారు. ప్రస్తుతం నాలుగవ సెమిస్టర్‌లో తరగతులు లేవనే నెపంతో పని గంటలను తగ్గించడం సరికాదన్నారు. కావున వెంటనే స్పందించి గంటల ప్రాతిపదికన పని చేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు ఎస్కెయు విసి సానుకూలంగా స్పందించారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

రోజువారి పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని కోవూరునగర్, రామ్‌నగర్, కోర్టు రోడ్డు ప్రాంతాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను కమిషనర్ బాలస్వామి శనివారం పరిశీలించారు. తర్వాత నగరంలోని ప్రధాన రహదారుల్లో చేపట్టిన పారిశుధ్య పనులపై ఎంహెచ్ఒ ఇన్‌ఛార్జి డాక్టర్ పావని, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లతో వైర్‌లెస్ సెట్ల ద్వారా వాకబు చేశారు. అక్కడి నుంచి కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, పాతూరు మార్కెట్ రోడ్డులో కంపాక్టర్ ద్వారా జరుగుతున్న చెత్త సేకరణ పనులను పరిశీలించారు. అనంతరం గుత్తి రోడ్డులోని అన్నాక్యాంటీన్‌ను సందర్శించి అల్పాహారం నాణ్యత, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. అక్కడి నుంచి అంబేద్కర్ ఫ్లైఓవర్, మారుతీనగర్ సర్వీస్ రోడ్డులో కాలువ పూడిక తీస్తున్న పనులను పరిశీలించారు.

చెత్త కుప్పలను పరిశీలిస్తున్న కమిషనర్

మూడో తరగతి.. కేంద్రం నుంచి బహుమతి..!

'వీరగాధ' పేరుతో బాలుని వ్యాసం

కేంద్ర ప్రభుత్వం నుంచి అభినందనలు

ప్రభుత్వ పాఠశాల ఆణిముత్యం జనీత్‌హర్ష

విద్యార్థి జణీత్ హర్షను అభినందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఆత్మకూరు

పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టుగా పసితనంలోనే మేధావుల జ్ఞానాన్ని సొంతం చేసుకున్నాడు. 3వ తరగతి చదువుతూ ఎనిమిదేళ్ల వయసులోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చూపిన సహకారంతో వ్యాసం రాసి కేంద్ర ప్రభుత్వం నుంచి తర్ఫీదు ధ్రువీకరణ పత్రం అందుకున్నాడు. పసితనంలోనే చిన్నారి జణీత్ హర్ష పలువురు మన్ననలు పొందుతూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

ఆత్మకూరు నార్త్ ప్రభుత్వ పాఠశాలలో జణీత్ హర్ష 3వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఆ బాలుడు ఉపాధ్యాయుల సహకారంతో 'వీరగాథ' అనే అంశంపై ఓ వ్యాసం రాశాడు. కేంద్ర ప్రభుత్వం బాలల విభాగంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలకు దీనిని పంపారు. వీరగాథ వ్యాసాన్ని రాసిన బాలుడు జనీత్ హర్షను కీర్తిస్తూ భారత ప్రభుత్వం నుంచి అభినందన పత్రం అందింది. ఆత్మకూరు హైస్కూల్‌లో శుక్రవారం నాడు నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమయంలో ఆత్మకూరు ఎంపీపీ నార్త్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న జనీత్ హర్ష సమావేశంలోనే కలెక్టర్ ఫోటోను ఆర్ట్ వేసి ఆయనకు చూపించారు. చిన్నారి ప్రతిభను చూసిన కలెక్టర్ బాలుని భుజం తట్టి ప్రశంసించారు. బొమ్మ ఎలా వేసావని అడగ్గా పాఠశాలలోని టీచర్ల ప్రోత్సాహంలో తాను బొమ్మలు గీయడం నేర్చుకున్నా అంటూ కలెక్టర్‌కు తెలియజేశాడు.

సర్పంచి కుమారుడైన ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం..

విద్యార్థి జణీత్ హర్ష ఆత్మకూరు మేజర్ పంచాయతీ సర్పంచి వన్నూరప్ప వరలక్ష్మి కుమారుడు. తల్లి సర్పంచి కాగా తండ్రి రైతు. సర్పంచి అయినా తన కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలనే ఉద్దేశంతో సర్పంచి వరలక్ష్మి నిశ్చయించుకున్నారు. అందులో భాగంగానే తన కుమారున్ని ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యాభ్యాసం చేయిస్తున్నారు. బాగా బోధించే ఉపాధ్యాయులు, పిల్లల్లో ప్రతిభ ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్‌కు ఏమాత్రం తీసిపోరని సర్పంచి వరలక్ష్మి నమ్ముతున్నారు.

'శ్రీరామిరెడ్డి' కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

దీక్షలో కూర్చొన్న కార్మికులు

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులను బెదిరిస్తూ పొట్టకొట్టే చర్యలు చేపడుతున్న సంబంధిత కాంట్రాక్టర్ అడపాల వెంట్రావు, ఆనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు స్థానిక రెవెన్యూ కార్యాలయం చేపట్టిన రిలే దీక్షలు శనివారం 20వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో కార్మికులు రాము, వన్నూరుస్వామి, అశోక్, ప్రకాష్, తిప్పేస్వామి, రాజు కూర్చొన్నారు. వీరి దీక్షలకు ఎటిఎం నాగరాజు, సిఐటియు తాలూకా అధ్యక్షులు రంగనాథ్, వినియోగదారుల సంఘం నాయకుడు చల్లాకిషోర్, బాలరాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ కాంట్రాక్టర్ అనుచరులుగా చెప్పుకుంటున్న గౌతమ్, కిరణ్ కలిసి 40 మంది కార్మికులతో ఖాళీ బాండ్లపై సంతకాలు చేయించడం చట్టవిరుద్ధమన్నారు. విషయాన్ని ఇప్పటికే డీఎస్పీ రవిబాబు, సిఐ హరినాథ్ దృష్టికి తీసుకెళ్లినా కేసులు నమోదు చేయలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రైతుల కష్టం పట్టని ప్రభుత్వం

అరటి రైతు ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

సిపిఎం, రైతుసంఘం

రైతు నాగలింగం కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సిపిఎం, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

'పండించిన పంటలకు గిట్టుబాటు లేక, పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితుల్లో జిల్లాలోని రైతులు ఆత్మహత్యలు చేసుకుని తనువు చాలిస్తున్నారు.. అన్నదాతల పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా వారిని ఆదుకునే చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోకపోవడం అత్యంత దారుణం' అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పేర్కొన్నారు. అప్పుల బాధతాళలేక రెండు రోజుల క్రితం పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు నాగలింగం కుటుంబ సభ్యులను సిపిఎం, రైతుసంఘం నాయకులు శనివారం పరామర్శించారు. రైతు ఆత్మహత్యకు గలకారణాలను కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. అరటికి గిట్టుబాటు ధర లేకపోవడంతో పంటల సాగుకు చేసిన అప్పులు తీర్చే మార్గం లేక రైతు నాగలింగం ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు నాయకుల ఎదుట కన్నీటి పర్యవంతం అయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ రైతు నాగలింగం సాగుచేసిన అరటి దిగుబడి బాగా వచ్చినా ధరపడిపోవడంతో పెట్టుబడులు కూడా చేతికందలేదన్నారు. పంట పెట్టుబడులు రాక అందుకోసం చేసిన అప్పులు తీర్చడం, కౌలు చెల్లించాల్సి రావడంతో రైతు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం విచారకరం అన్నారు. నాగలింగం ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అన్నారు. ఈ రైతు కుటుంబానికి ఇప్పటికీ కనీసం సొంత ఇల్లు లేదన్నారు. ఆయన తండ్రికి అనారోగ్యం, భార్య అరటి గెలలు మోసే కూలీగా వెళ్తున్నారన్నారు. ఇంతటి పేదరికంలో ఉన్న ఈ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బిహెచ్.రాయుడు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. చేతికొచ్చిన పంటలు అమ్ముకునే సమయానికి గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. ఈ క్రమంలోనే అప్పులు భారం మోయలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, టన్ను 15వేలుతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని వామపక్ష, రైతుసంఘాలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదంటే రైతులపై ప్రభుత్వానికి ఎలాంటి ప్రేమ ఉందో అర్థం అవుతోందన్నారు. ప్రచారాల పేరుతో రైతన్నా మీకోసం అంటూ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల దుస్థితిని గుర్తించి అరటి, మొక్క జొన్న, పత్తి, వరి, కంది పంటలను గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం దత్తత తీసుకుని అన్ని సదుపాయాలూ కల్పించాలన్నారు. ఆయన పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. వారికి పక్కగృహం మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి, నాయకులు ఆర్.కుళ్లాయప్ప, పుట్లూరు మండల నాయకులు సూరి, పెద్దయ్య, భాస్కరరెడ్డి, కుళ్లాయప్ప, శివారెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేద్దాం

వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి

ప్రజాశక్తి-కూడేరు

పోస్టర్లను విడుదల చేస్తున్న వ్యకాసం, సిఐటియు నాయకులు

విశాఖపట్నంలో నిర్వహించనున్న సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని వ్యకాసం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో అంగన్వాడీలు, వ్యకాసం, సిఐటియు నాయకులతో కలిసి మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ముఖ్యంగా లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ప్రతి కార్మికుడు, కూలీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి, అంగన్వాడీల యూనియన్ మండల నాయకులు పారిజాత, రామాంజినమ్మ, వర్కర్లు లక్ష్మీదేవి, నిర్మల, కళ, సిఐటియు మండల నాయకులు ఖరీం, హమాలీ, యూనియన్ నాయకులు నాగరాజు, చిన్న సంగప్ప, రైతుసంఘం నాయకులు వెంకటేష్, వీరప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణ, మల్లికార్జున మేకల పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఇసురాళ్లపల్లి గ్రామంలో ఉన్న బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఇందులో భాగంగా హాస్టల్‌లోని గదులు, పరిసరాలు, వంటగదిని పరిశీలించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన బీసీ సంక్షేమ సహాయ అధికారిణి రంగమ్మ దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు శివ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-శింగనమల

ప్లాస్టిక్ వాడకం నిర్మూలనపై మండల పరిధిలోని చిన్నమట్లగొంది గ్రామంలో శనివారం అవగాహన కల్పించారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగగా వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి నిరుద్యోగం, అక్షరాస్యత, స్వచ్ఛ భారత్, యోగా, డిజిటల్ లావాదేవీలు, స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.శివప్రసాద్, సర్పంచు పార్నపల్లి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, ఎస్ఆర్ఐటి ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ యు.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జి.చిన్నపుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పొగాకుకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

యువత పొగాకుకు దూరంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణిఎస్తేరు సూచించారు. శనివారం మండల పరిధిలోని 'టోబాకో ఫ్రీ యూత్ కాంపెయిన్ 3.0'లో భాగంగా కోనాపురం గ్రామంలో పొగాకు వాడకానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఎంఎల్‌హెచ్‌పి సల్మా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఉపాధ్యాయులు తిరుపాలు, హరి, బాలాజీ, ఆశా కార్యకర్తలు గీత, తిప్పక్క, కొల్లమ్మ, శివమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు శాంతకుమారి, అంజనమ్మ, పెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత ఆక్రందనలు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఆరుగాలం కష్టపడి సాగుచేస్తున్న అన్నదాత ఆక్రందనలు పాలకులకు వినిపించడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు దెబ్బతీస్తుంటే... గిట్టుబాటు ధరల్లేక మరోవైపున రైతుకు నష్టాలే మిగులుతున్నాయి. గడిచిన నెల రోజులుగా అరటి రైతులు గిట్టుబాటు ధరలేదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రైతు సంఘాలు, ప్రతిపక్షాలు అరటి రైతును ఆదుకోవాలని కోరుతూనే ఉన్నారు. కాని ప్రభుత్వం ఆ రైతును ఆదుకునే చర్యలేవీ చేపట్టలేదు. ఉద్యానవన కాన్క్లేవ్‌ల్లో ఉద్యానవన రైతును ఎక్కడికో తీసుకెళుతామని ప్రకటించిన నేతలెవరూ అరటి రైతు కష్టాలు తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు. చివరకు ఒక రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పుట్లూరు మండలం వెల్లుట్లలో నాగలింగం అనే రైతు అప్పుల బాధతో నాలుగు రోజుల క్రితం తన పొలంలోనే పురుగుల మందు తనువు చాలించాడు. ఈ ఆత్మహత్యను ప్రభుత్వం పంట సాగు వల్ల కాదు... వ్యాపారంలో వచ్చిన నష్టాలే కారణమని చెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుండడం విస్మయం కలిగిస్తోంది. ఏ రైతు ఆత్మహత్య చేసుకున్నా పెద్దగా స్పందించని వ్యవసాయ శాఖ మంత్రి నాగలింగం మరణంపై స్పందించి ప్రకటన జారీ చేయడం గమనార్హం. ఈ వారం రోజుల వ్యవధిలో పామిడి, కూడేరులో ఒక రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ రైతు ఆత్మహత్యలపై ప్రజాప్రతినిధులెవరూ స్పందించలేదు. కనీసం ఆ కుటుంబాలను ఆదుకుంటామన్న ప్రకటనా లేదు. కాని నాగలింగం విషయంలో మాత్రం ఆయన వ్యాపారంలో నష్టాలతోనే చనిపోయినట్టు చెప్పే ప్రయత్నాలు చేయడంతోపాటు ప్రభుత్వం ఆదుకుంటుందని హామీనిచ్చారు. ఇతర రైతు కుటుంబాల విషయంల ఆప్రకటన ఎందుకు రాలేదన్న చర్చ నడుస్తోంది. ఇప్పటికే రైతు ఆత్మహత్యలుగా ప్రభుత్వం పరిధిలో నమోదయి కూడా పరిహారం అందని వారు జిల్లాలో పదుల సంఖ్యలోనే ఉన్నాయి. వారు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఆ కుటుంబాల రోదనలు అరణ్య రోదనలుగానే ఉన్నాయి. ఇది ఇలాగుంటే పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతూనే ఉన్నారు. మొక్కజొన్న రైతులు అనేక రోజులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ప్రభుత్వం ఇప్పటి వరకు పంటల కొనుగోళ్లపై ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదు. అదే విధంగా పంటనష్టానికి సంబంధించి కూడా ఇప్పటి వరకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటలబీమా ఏదీ అందలేదు. ఎప్పటికిస్తారో కూడా ప్రభుత్వం వైపు నుంచి ప్రకటనలేదు. ఇలా అన్ని విధాలుగానూ రైతులకు ఇక్కట్లు తప్ప సహాయం అందుతున్న పరిస్థితి లేదు. దీనిపై రైతు సంఘాలు ఎప్పటికప్పుడు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయితే ప్రభుత్వం వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు.

ఈ వారంలో ఏపి రైతు సంఘం అనంతపురం జిల్లా మహాసభ జరిగింది. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామం పరిధిలో ఈ మహాసభ జరిగింది. ఈ మహాసభ సందర్భంగానూ రైతు సమస్యలపై ప్రతినిధులు చర్చించారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీటి నిర్వహణపైనా ఈ వారం పెద్ద చర్చనీయాంశంగా మారింది. పిఎబిఆర్ కుడి కాలువ గేట్లు తెరుచుకోకపోవడంతో ఇంజినీర్లు అనేక ప్రయత్నాలు చేసి చివరకు తెరిచారు. దీంతో పిఎబిఆర్ నుంచి కుడికాలువకు నీటిని విడుదల చేశారు. నిర్వహణకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ వస్తున్నాయి. ప్రభుత్వం ఏ మేరకు నిధులు కేటాయిస్తున్నది చూడాల్సి ఉంది.

ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా పి.రమేష్‌బాబు

ప్రజాశక్తి-అనంతపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనం డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా పి.రమేష్‌బాబు ఎన్నికయ్యారు. శనివారం నగరంలోని ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం భవనంలో ఎపి ఎన్‌జిఒ సంఘం, ఎపి జెఎసి ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, సిటీ ప్రెసిడెంట్ మనోహర్‌రెడ్డి, ఆల్ ఇండియా గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ వై.నాగేశ్వరావు సమక్షంలో రమేష్‌బాబును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు పి.నాగభూషణం, హెచ్ఎం బాషా, వై.మల్లికార్జున, అయూబు, నారాయణస్వామి, ఖాజాసాబ్, బాబు, దిన్ వెంకటరాముడు, విశ్రాంత ఉద్యోగులు ఎన్ఎస్ వరదరాజులు, భాస్కర్, జిల్లా కోశాధికారి ఎ.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కల్వర్టు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

కల్వర్టును పరిశీలిస్తున్న ఎంపిడిఒ

మండలంలోని ఉం తకల్లు గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మించాలని సర్పంచు ముక్కన్న కోరారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఎంపిడిఒ విజయభాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ ఉంతకల్లుకు వెళ్లే ప్రధాన దార్పిపై కస్తూరిబా గురుకుల పాఠశాల సమీపంలో కల్వర్టు పైపు పగిలి ప్రమాదకరంగా మారిందన్నారు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని కల్వర్టును నిర్మించాలని కోరారు. ఇందుకు ఎంపిడిఒ స్పందిస్తూ వెంటనే అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

పామిడి : మండలంలోని ఎరువులు, రసాయనిక మందుల దుకాణాలను ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా జువారి ఫారం జైకిసాన్ జంక్షన్ దుకాణంలో అనుమతులు లేని 5,316.75 కిలోల రసాయనిక నిక ఎరువులను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.20వేలు విరాళం

గుత్తి : గుత్తి కోట ముఖ ద్వారం వద్ద ఉన్న 9వ వార్డు ప్రాథమిక పాఠశాలకు గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు చౌదరి విజయ్‌భాస్కర్ రూ.20వేల విరాళం అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శేషాద్రి విద్యార్థుల భోజన సౌకర్యం కోసం షెడ్డు నిర్మాణం చేపట్టేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. దీంతో చౌదరి విజయ్ భాస్కర్ తన వంతు సహకారంగా రూ.20 వేలు విరాళం ప్రకటించారు. అందులో భాగంగా శనివారం విరాళాన్ని హెచ్ఎంకు అందజేశారు. కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారు బాబాసాహెబ్, భాస్కర్, బ్రహ్మయ్య, మృత్యుంజయరావు, వీరేష్, శివ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'అక్షరాంధ్ర' ప్రారంభం

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని 28వ ఎన్నికల వార్డులో ఏర్పాటు చేసిన అక్షరాంధ్ర కార్యక్రమాన్ని టిడిపి వార్డు ఇన్‌ఛార్జి పొరాళు ధనార్జన, రీసోర్స్‌పర్సన్ రూప శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి ఒక్కరికీ విద్య ఉండాలన్న ఉద్దేశంతో 'అక్షరాంధ్ర' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, జావీద్, ఎర్రిస్వామి, మహిళలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S. No:664/2024

Between:
Canara Bank. (Rep by its Authorized officer, T.Venkata Reddy, Branch Manager, Canara Bank, Main Branch-II, Ananthapuramu) **...Plaintiff**

And

K.Nagendra Prasad and another **...Defendants**

Notice to Defendant No:1&2

D1:K.Nagendra Prasad S/o K. Rathnaiah, PC No.2169, Penugonda Police Station, Residing at II Town Police Quarters, Ananthapuramu.
D2:A.Anjineyulu S/o A.Appanna, ARPC 1310, A.R.Police line, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 26-02-2026వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K.Ramesh babu, Advocate,
Anantapuramu.Cell:9398549442

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No:430/2023 in O.S.No:322/2017

Between:
1.లక్కం రంగస్వామి S/o బాలన్న
2.లక్కం ఓబులమ్మ W/o రంగస్వామి
ఇద్దరిది యర్రగుంటపల్లి గ్రామం, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా. **...అర్జీదారులు/వాదులు**

ఎదరి

లక్కం కోన రంగయ్య మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు/ ఎల్.ఆర్స్ ఆఫ్ డిఫెండెంట్స్ నెం.1
R_{11}:లక్కం ప్రమీల D/o కోన రంగయ్య, యర్రగుంటపల్లి గ్రామం, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా.

R_{11} కు U/O 22 R4 (1) C.P.C ప్రకారము నోటీసు

పై దావాలో అర్జీదారులు R_{11} (ఎల్.ప్రమీల అను నిన్ను చనిపోయిన లక్కం రంగయ్య @ కొండయ్య (D1) కు వారసురాలుగ అని, నిన్ను పై దావాలో లక్కం కోనా రంగయ్యకు వారసురాలిగా చేర్చమని కోరుతూ అర్జీ దాఖలు చేసి యున్నారు. పై అర్జీలో నీకు అభ్యంతరములున్న యెడల 09-12-2025వ తేదిన పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గం॥లకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకోవచ్చును. లేని యెడల కోర్టులో లభించిన దస్తా వేజుల ప్రకారము తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
సి.రమేష్‌నాథ రెడ్డి,
కె.శంకర రెడ్డి,
డి.ఎస్.రామక్రిష్ణ,
వాదితరుపు న్యాయవాదులు, తాడిపత్రి.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No:433/2023 in O.S.No:322/2017

Between:
1.లక్కం రంగస్వామి S/o బాలన్న
2.లక్కం ఓబులమ్మ W/o రంగస్వామి
ఇద్దరిది యర్రగుంటపల్లి గ్రామం, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా. **...అర్జీదారులు/వాదులు**

ఎదరి

లక్కం కోన రంగయ్య మరియు ఇతరులు
R_{13}:లక్కం పుష్ప D/o రంగారెడ్డి,
R_{14}:లక్కం లక్ష్మి D/o రంగారెడ్డి,
ఇద్దరిది యర్రగుంటపల్లి గ్రామం, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా.
...రెస్పాండెంట్లు/ ఎల్.ఆర్స్ ఆఫ్ డిఫెండెంట్స్ నెం.3

R_{13}, R_{14} లకు U/O 22 R4 (1) C.P.C ప్రకారము నోటీసు

పై దావాలో అర్జీదారులు R_{13} (ఎల్.పుష్ప) R_{14} (ఎల్.లక్ష్మి) అను మిమ్ములను చనిపోయిన లక్కం రంగారెడ్డి (D3) కు వారసులు అని మిమ్ములను పై దావాలో లక్కం రంగారెడ్డి వారసురాలుగా చేర్చమని కోరుతూ అర్జీ దాఖలు చేసియున్నారు. పై అర్జీలో నీకు అభ్యంతరములున్న యెడల 09-12-2025వ తేదిన పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గం॥లకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకోవచ్చును. లేని యెడల కోర్టులో లభించిన దస్తా వేజుల ప్రకారము తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
సి.రమేష్‌నాథ రెడ్డి,
కె.శంకర రెడ్డి,
డి.శివరామక్రిష్ణ,
వాదితరుపు న్యాయవాదులు, తాడిపత్రి.

వైఎస్ఆర్ విగ్రహ ధ్వంసం దుర్మార్గం

వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథరెడ్డి

రాస్తారో చేస్తున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-కణేకల్లు

మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో గుర్తు తెలియని దండగులు ధ్వంసం చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీగా చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన రాయదుర్గ నియోజక వర్గం ప్రాంతంలో రెచ్చగొట్టే విధంగా విగ్రహాలు ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎప్పుడూ ఒకే పార్టీ అధికారంలో ఉండదని, ఎవరు అధికారంలో ఉన్నా ఇలాంటి పనులు చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మావతి, మండల కన్వీనర్ బ్రహ్మయ్య, ఉపేందర్‌రెడ్డి, ఉషారాణి, కేశవరెడ్డి, జయరామ్‌రెడ్డి, ఆది, సద్గురు, చంద్రశేఖర్, జయరాం, సొల్లాపురం భాస్కర్, ఫణీంద్ర, మారెన్న, వేమన ప్రకాష్, నాగిరెడ్డి, సలీం, శర్మస్, బద్రీ, నబిసా, ఖలందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తికోట ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గుత్తి

వచ్చేనెల 24, 25వ తేదీల్లో జరిగే గుత్తి కోట ఉత్సవాల ఏర్పాట్లపై శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. జబ్బార్ మియా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించేందుకు స్థానిక పట్టణంలోని క్రీడా మైదానం, ఎమ్మెస్ పాఠశాల వద్ద ఉన్న మైదానాన్ని అధికారులు పరిశీలించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టామని ఈ సందరరేగా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి జయకుమార్, ఉప తహశీల్దార్ ఎంకె.సూర్యనారాయణ, ఎస్ఐ ఎ.నాగప్ప, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, డిఇఒ హేమచంద్ర కుమార్, ఎఇ గోవిందప్ప, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, టౌన్ ప్లానింగ్ సర్వేయర్ దినేష్‌రెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు సి.విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పికే ఎరువులు విక్రయించాలి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని ఇంటర్నల్ స్క్వాడ్, ఉరవకొండ ఎడిఎ సత్యనారాయణ సూచించారు. శనివారం పట్టణంలోని ఎరువుల దుకాణాలు, 74 ఉడేగోళం ప్రాథమిక సహకార సంఘం సొసైటీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పి ధరలకు మించి అధిక ధరలకు విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విక్రయాలకు సంబంధించిన బిల్లును తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అనుమతి లేని ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మండల వ్యవసాయ అధికారి అహ్మద్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని ఉద్దేహాల్, గోవిందువాడ గ్రామాల్లో ఉన్న రసాయన ఎరువుల దుకాణాలను స్పెషల్ స్క్వాడ్ ఎడి సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలన్నారు. అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎస్ఒ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన జెఎన్‌టియు ఉద్యోగులు

అనంతపురం : జిల్లాకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జెఎన్‌టియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంలో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబుగారి శిరీష్‌రెడ్డి, సెక్రటరీ డి.వెంకటరాముడు, వైస్ ప్రెసిడెంట్ ఎం.క్రిస్టయ్య, కన్వీనర్ జి.దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటరాముడు, మధుసూదన్‌రెడ్డి, పవనకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తాడిపత్రి

నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యమని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 262 వివిధ రకాల ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించి ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల వినతులకు తక్షణం పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామన్నారు.

జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం..

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిచేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్‌లో జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపై జర్నలిస్టుల సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకటరామిరెడ్డి, కన్నా, పుల్లయ్య, మధు, రామాంజి, రమేష్, ప్రసాద్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో మెరిసిన స్కేటింగ్ చిన్నారులు

అనంతపురం : ఈనెల 1 నుంచి 3వతేదీ వరరూ జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అనంతపురం స్కేటింగ్ చిన్నారులు సత్తా చాటారు. అండర్-11 క్వాడ్ విభాగంలో హంజాం 1 కాంస్యం, ధృతి 1 వెండి పతకం, ఇన్లైన్ విభాగంలో లేహత్ చంద్ర స్వర్ణం, ముక్తేశ్వరి కాంస్యం సాధించారు. అలాగే అండర్-14 విభాగంలో హనీష్ 1 కాంస్య, లేహత్ చంద్ర స్వర్ణ పతకాలు సాధించారు. ఈమేరకు ఆయా చిన్నారులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కె.శ్రీనివాసులు, టి.లక్ష్మీనారాయణ, పి.శకుంతల, టి.సుహాసిని, జిలా కోచ్ పి.నాగేంద్ర, సహాయ కోచ్ ఎం.అనిల్, వి.హేమంత్ అభినందించారు.

టెన్త్ మోడల్ పేపర్లు పంపిణీ

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా మోడల్ పేపర్లు పంపిణీ చేసినట్లు ఎంఇఒ ఓబుళపతి తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉండే ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లను మిత్ర బృంద ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సాయిరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, యుటిఎఫ్ అధ్యక్షుడు రామాంజనేయులు, మిత్ర బృంద సభ్యులు లోకేష్, సాయిరాం, రాజేష్, భాస్కర్, శ్రీనాథ్, నరహరి, యశ్వంత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవం సురక్షితం

ప్రజాశక్తి-బెలుగుప్ప

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవడం ద్వారా తల్లీబిడ్డలు సురక్షితంగా ఉంటారని డాక్టర్ రవికుమార్ సూచించారు. శనివారం మండల పరిధిలోని శీర్పి గ్రామంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరోగ్యంపై సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, హెల్త్ సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పి భార్గవి, ఎఎన్ఎం రుక్మిణి, హెల్త్ అసిస్టెంట్లు గోవిందరాజులు, అంగన్వాడీలు అనసూయమ్మ, కవిత, ఆశావర్కర్ ఆదెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జి బిఎస్.భానుమతికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-అనంతపురం

హైకోర్టు జడ్జితో మాట్లాడుతున్న జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి బిఎస్.భానుమతి శనివారం జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా జడ్జి ఇ.భీమారావు, కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ జగదీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకని బెస్త సేవాసంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి రమణ, జిల్లా గౌరవాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు గంగప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ట్రెజరర్ నాగేంద్ర, జిల్లా నాయకులు శంకర్, పామిడి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, నాగరాజు, వెంకీ, వెంకట, వెంగముని పాల్గొన్నారు.

నార్పల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఎస్‌కె మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ రామాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఖాదర్‌వలి, మిద్దె కుళ్లాయప్ప, జడ్పిటిసి వేదాంతం నాగరత్నమ్మ, వైసిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాసు, నాయకులు వేదాంతం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు కృషి చేస్తున్నట్లు విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం, ఆయన బోధనలు, ఆయన నేతృత్వంలో ఇచ్చిన రాజ్యాంగాన్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అలాంటి మహానుభావుడు చూపిన మార్గంలో రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బండి కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు కురుబ హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, నాయకులు బండి భారతి, పొరాళ్ల పురుషోత్తం, చిన్నికృష్ణ, గ్యాస్ కృష్ణ, మల్లి, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజానీకానికి రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు, బాధ్యతలను కల్పించారన్నారు. నోరులేని వారికి నోరై కార్మికుల హక్కులను చట్టం ద్వారా కల్పించారన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికి చెందిన వాడు కాదని.. సమాజంలోని అన్ని వర్గాలు, కులాలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించాడని గుర్తు చేశారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాంగంతోపాటు హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు ఆర్.కుళ్లాయప్ప, ఎపి గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్.ఎర్ర కొండప్ప, నాయకులు బి.ఎర్నాగయ్య, బి.సుబ్రమణ్యం, చిన్నాంజనేయులు, నాగేంద్ర, నాగరాజు, రామాంజనేయులు, వెంకటమ్మ, పవిత్ర, విజయ్, సుధాకర్, ఓబులేసు, పవన్‌కళ్యాణ్, నాగేంద్ర, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుత్తి : జెవివి, కెవిపిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు పి.వెంకటరామిరెడ్డి, రంగనాథ్, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, రైతుసంఘం నాయకుడు బి.రామకృష్ణ, సిఐటియు నాయకులు ఎం.మల్లేష్, సి.రమేష్, మారి, ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు రేవతి, ఎన్.రేణుక, మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి, వైసిపి, సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.


బుక్కరాయసముద్రంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

అనంతపురం : అనంతపురంలోని జెఎన్‌టియు పరిపాలన భవనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి హెచ్.సుదర్శనరావు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఒఎస్‌డి విసి ఎన్.దేవన్న, డైరెక్టర్లు వైశాలి ఘోర్పడే, పద్మ సువర్ణ, ఆర్.కిరణ్మయి, నాగప్రసాద్ నాయుడు, బి.దుర్గాప్రసాద్, బి.ఈశ్వర్‌రెడ్డి, విబి.చిత్ర, సి.శోభాబిందు, ఎపి.శివకుమార్, చంద్రమోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర, కెబి.చంద్రశేఖర్, దిలీప్‌కుమార్, ఎం.అంకారావు, రామశేఖర్‌రెడ్డి, జె.శ్రీనివాసులు, శ్రీధర్, అజితా, బి.ఓంప్రకాష్, ఫైనాన్స్ ఆఫీసర్ వెంకట శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళా హత్య కేసు ఛేదింపు

గుత్తి : ఇటీవల గుత్తిలో జరిగిన విజయలక్ష్మి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంతకల్లు డీఎస్పీ ఎ.శ్రీనివాస్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన విజయలక్ష్మి అలియాస్ రెడ్డమ్మ గుడ్ షపర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎదురుగా నివాసం ఉండేది. ఆ ఇంటిలో అద్దెకు గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ఆటో డ్రైవర్ బంధాల రాము, భార్య అలీసమ్మ ఉండేవారు. ఈనేపథ్యంలో తమకు డబ్బు అవసరం నిమిత్తం ఇంటి యజమానురాలైన విజయలక్ష్మిని గతనెల 26వ తేదీన ఆమె పొలం నుంచి వచ్చే కంపచెట్లల్లో గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం ఆమె మెడలోని బంగారు గొలుసు, చెవి కమ్మలు, సెల్‌ఫోన్ తీసుకుని ఇంట్లో పెట్టారు. అదేరోజు మధ్యాహ్నం విజయలక్ష్మి మృతదేహాన్ని ఆటోలో వేసుకుని గుంతకల్లు మండలం వైటీ చెరువు గ్రామంలో ఉన్న చెరువులో పడేశారు. మృతురాలి బంగారు గొలుసును సాయంత్రం గుత్తిలోని ఓ ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు పెట్టారు. ఈమేరకు సిఐ ఎం.రామారావు, ఎస్ఐలు కె.సురేష్, ఎ.నాగప్ప ఆధ్వర్యంలో అన్నికోణాల్లో దర్యాప్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్టు చేసి విచారించగా నిజాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి రెండు సెల్‌ఫోన్లు, జత బంగారు కమ్మలు, ఆటోను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛూదించిన సిఐ, ఎస్ఐ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ థామస్ డెన్ని, హెడ్‌కానిస్టేబుల్ జి.హనుమంతు, కానిస్టేబుళ్లు, పాల్గొన్నారు.

కుక్కల దాడి.. 50గొర్రె పిల్లలు మృతి

శింగనమల : మండల పరిధిలోని ఆకులేడు పంచాయతీ మదిరేపల్లి గ్రామంలో కుక్కల దాడిలో 50 గొర్రె పిల్లలు మృతిచెందాయి. వివరాల్లోకి వెళ్తే.. మదిరేపల్లి గ్రామానికి చెందిన కురుబ నారాయణస్వామి, వడ్డే శ్రీరాములు, వీరనారాయణ, నాగప్పకు చెందిన గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో మృతిచెందాయి. విషయం తెలుసుకున్న వైద్యులు కిరణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు రహంతుల్లా, గోగుల నాగభూషణం, మోహన్‌నాయుడు, తదితరులు పరిశీలించారు.